# పలుకే బంగారమాయెనా

**రచన:** శ్రీ రామదాసు
**తాళం:** ఏక తాళం

**రాగం:** ఆనందభైరవి
**క్రియలు:** 4

**<u>పల్లవి:</u>** పలుకే బంగారమాయెనా...............
పలుకే బంగారమాయెనా కోదండపాణి } - 2
పలుకే బంగారమాయెనా

**<u>చరణం 1:</u>** పలుకే బంగారమాయె పిలిచిన పలుకవేమి - 2
కలలో నీ నామస్మరణ మరువ చక్కని తండ్రి
॥పలుకే బంగారమాయెనా॥

**<u>చరణం 2:</u>** ఇరవుగ నిసుకలోన బొరలీన ఉడుత భక్తికి - 2
కరుణించి బ్రోచితివని నెర నమ్మితి నిన్నే తండ్రి
॥పలుకే బంగారమాయెనా॥

**<u>చరణం 3:</u>** రాతిని నాతిగ చేసి భూతలమున ప్ర-
ఖ్యాతి చెందితివని ప్రీతితో నమ్మితి తండ్రి } - 2
॥పలుకే బంగారమాయెనా॥

**<u>చరణం 4:</u>** ఎంత వేడినగాని సుంతైన దయ రాదు - 2
(పంతము సేయ నే)నెంతటి వాడను తండ్రి - 2
॥పలుకే బంగారమాయెనా॥

**<u>చరణం 5:</u>** శరణాగతత్రాణ బిరుదాంకితుడవు గావ - 2
కరుణించు భద్రాచల వర రామదాస పోషక

పలుకే బంగారమాయెనా కోదండపాణి } - 2
పలుకే బంగారమాయెనా